'ప్రతిపక్షికీ గూడంటూ ఒకటి వుంటుంది. మానవుడై వుండికూడా స్వంత గూడంటూ ఒకటి లేకపోవడం ఘోరం' అన్నాడు జగన్నాథం ఆకాశంకేసి చూస్తూ.

నేనేం మాట్లాడలేదు.

# కొత్తయిల్లు

ముదిలి మహేశ్వరరావు

[స్వంతయిల్లు కట్టుకోవాలని తాపత్రయపడ్డాడు. అందుకు గాను కట్నంరూపేణా డబ్బు వస్తుందని మూర్ఛరోగం పిల్లను తమ్ముడికి చేయ సిద్ధపడ్డాడు. కాని చివరకు జరిగిందేమిటి?...]

'ఉద్యోగస్తుడివి కనుక స్వంతఇల్లుబాధ నీకు లేకపోవచ్చు. ఎటొచ్చీ బదిలీల సాకు వుండనే వుంది. కాని ఈ వూర్లోనేవుంటూ ఇల్లు కట్టుకోలేకపోవడం నాచేతకాని తనమే' తిరిగి అతనే అన్నాడు.

నవ్వాను. 'నీకేం వ్యాపారం వుండనే వుంది. లక్షణమైన ఈ మామిడితోట.అన్నిటికి సదుపాయంగా వున్న అద్దెయిల్లు. ఇరవై రూపాయిలకు వచ్చే ఇరవై వేలరూపాయిలు ఇల్లు. అటువంటి యిల్లు ఎవడికి దొరుకుతుంది గనుక' అన్నా.

'ఆ మాటా నిజమే. ఏదో మా నాన్న వున్నప్పుడు అద్దెకు తీసుకున్నాడట. అప్పుడు ఐదు రూపాయిలు అద్దె. పదేళ్ళు దాటాక ఇరవైకి పెంచాడు ఈ ఇంటి ఓనరు. ఐనా నేనెప్పుడు కనిపించినా వాడు నావేపు క్రూరంగా చూస్తుంటాడు. వాళ్ల సొమ్మేదో అన్యాయంగా అనుభవిస్తున్నట్టు.'

జగన్నాథాన్ని నేను చాలాకాలంనుంచీ ఎరుగుదును. ఉద్యోగరీత్యా నేను బెజవాడలో వుంటున్నా. వీలుంటే పక్షంరోజుల కొక సారైనా ఈ వూరొచ్చి పోతుంటాను. అందుకు కారణం జగన్నాథమే. మా ఇద్దరి భావాలు ఏనాడూ కలవవు. అయితేనేం ఎప్పుడూ ఇద్దరం వాడి మామిడితోటలో కూచొని కాలాన్ని వెళ్లబుచ్చుతాం. ఆ వూరి సంగతులు అన్నీ వాడినోటంట వింటే నాకొక సరదా.

'అదిసరే ఇంత హఠాత్తుగా కొత్తయింటికి పోనిచ్చేవేం నీ ఆలోచనలు?' అడిగాను.

'నయమే. ఈ సంగతి చాన్నాళ్లనుంచీ మనసులో మెదులుతోంది ఎటొచ్చీ నిన్నే స్వగతం ప్రకాశం అయింది.'

'ఏమిటీ?'

'అసలుసంగతి విను. మా వీధిలోనే ఓ వైశ్య కుటుంబంవుంది. యింటి యజమాని ముసలాడు. ఇద్దరు కొడుకులికి పెళ్ళి చేసాడు అంతా కలిసి ముసల్దానితోపాటు ఆరుగురు. ఓ వూరికొంగ్లో వుండేవాడు పెద్దాడికి జీతం ఎనభై, చిన్నాడికి నలభైయూ. సంసారం గుట్టుగానే సాగిపోయేది. ముసల్ది మాత్రం పెద్దకోడల్ని కొంచె రాచి రంపాన పెట్టేమాట నిజమే. అంతమాత్రంచేత ఆ ఆడ కూతురు నూతిలో పడవలసిన అవసరంలేదు. కాని నూతిలో పడింది. దానివెనుక బోలెడు కథుందని వాళ్ళూ వీళ్ళూ అన్నారనుకో, కాని అసలు సంగతి అదికాదు. వాళ్లుంటున్న ఇంటిపక్కనే మరో చిన్న వూరిపాక వుంది. కొన్నాళ్ళపాటు అందులో ఓ మంగలి వుండేవాడు. తర్వాత ఖాళీచేసి పోయాడు. అందులోకి మారిపోవాలని ఆ కోడలు ఆలోచన. చివరికి సాధించింది. అయితే ఆ యింటిని కొత్తదానిగ చేయడంలో వాళ్ళుపడ్డ శ్రమ ఇంతా అంతా కాదు. ఎలాగయితేనేం స్వంత ఇల్లు అనిపించుకున్నారు. మాకావా స్వంత యిల్లు అంటే వున్నయావ' జగన్నాథం ఆపాడు.

'ఏదో కోడరికంగూర్చి చెప్పుకొచ్చేవ్. సరేగాని వాళ్లు నిమిషాలమీద ఓ ఇంటివాళ్ళయ్యారూ అంటే వూరిపాక వేసుకున్నారు. గాబట్టి, నువ్వూ ఓ పాక వేసుకోకూడదూ అభ్యంతరం వుండదు' అన్నా.

'గొప్పసలహా. అందులో వుండటానికి నామోషీమాట అలావుంచు. పంచాయితీవాళ్లు బాధ ఎవడు పడగలడు. వాళ్ళ నోరు మూయించడానికి అయ్యేఖర్చు...అమ్మో'

'అయితే ఏమాత్రంలో కడతావు! ఎంత చెడ్డా ఇల్లనేది పదివేలలో వుండాలి' అన్నాను.

'అదే ఆలోచిస్తున్నా. నావద్గర మాత్రం మూడువేలకు మించేంలేదు.'

'సరే ఇక ఇల్లు సంగతి ఆపెయ్. అదీకాక నీ వయస్సు ముప్పైపైమాడు. పిల్లలా ఇద్దరు. ఇప్పుడే ఈ జంజాటం ఎందుకు? మరో ,,దేళ్ళు పోయాక ఆలోచించొచ్చు ఈలోగా వ్యాపారంలో లాభం రాదన్న మాట ఏమిటి'

ఈ సారి బాధగానే అన్నాడు.

'ఈ విషయం గురించే చాలాకాలంనుంచీ ఆలోచిస్తూ వచ్చా. ఇక వెనక్కి నెట్టడానికి లాభంలేదు. స్వంతఇల్లంటూ ఒకటికట్టి అందులో హాయిగా మేము వాల్చాలన్న తపన తన్నింకా బాధిస్తూనే వుందనుకో. నీకు తెలీదు ఒకఇల్లంటూ వుంటే జీవితంలో గొప్ప ఆసరా.'

కాస్సేపు వూరుకొని మళ్లీ అన్నాడు.

'మా తమ్ముడు తెలుసుగా. బి. కాం. ఈ మధ్యే బెజవాడ ఆర్. టి. సి. లో వుద్యోగం వచ్చింది,'

'అలాగా. బెజవాడలో ఎప్పుడూ అగుపించలేదేం మరి.'

'లేదు. రెండ్రోజుల్లో వెళ్తున్నాడు. నీదగ్గరికి పంపిస్తాలే'

సరే అన్నా. తర్వాత మళ్ళీ చెప్పుకొచ్చేడు జగన్నాథం

'స్నేహితుడివి గాబట్టి చెప్తున్నాను. నాకు వాడిమీదే ఆశేవుంది. గుడివాడవాళ్ళు — మాకు దూరపు బంధువులవుతారులే ఏడెనిమిది వేలదాకా కట్నం ఇస్తానంటున్నారు తొందర్లో కుదిర్తే, ఆ డబ్బుతో ఈ ఏర్పాటు జరిపిద్దామని ఉద్దేశం.

ఆశ్చర్యపోయాను. తండ్రిపోయిన దగ్గర నుంచీ జగన్నాథం తమ్ముడు సూర్యనారాయణని అమితంగా అభిమానించి చదువు చెప్పించిన మాట నిజమే. కాని ఇప్పుడు స్వప్రయోజనం కోసం పెండ్లిచెయ్యాలనుకోడంలో జగన్నాథం స్వార్థపరత్వం ఏమాత్రం? తమ్ముడి చదువు, తమ్ముడి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొనికాక, తన భవిష్యత్తును దృష్టిలోవుంచి జరిపించాడా అనిపించింది. అంతకంటే జగన్నాథం గురించి ఎక్కువ ఆలోచించలేకపోయాను.

◆ ◆ ◆

జగన్నాథం చెప్పినట్టే సూర్యనారాయణ ఓసారి ఆఫీసులో కలిసాడు మనిషి పీలగా, చామనఛాయలో వుంటాడు.

కుశలప్రశ్నలన్నీ అయ్యాయి. వుద్యోగంలో జాయిను అవుతాడట. వెళ్ళేముందు 'తరుచువస్తుండవోయ్' అంటూ ఇంటి ఎడ్రసు ఇచ్చాను.

అంతే తర్వాత మళ్ళీ అగుపించలా. చాలారోజుల తర్వాత గవర్నర్‌పేట సెంటర్‌లో అగుపించాడు రిక్షాలో పోతున్నాడు. కేకేసాను. కానీ గుర్తించలేదు. రిక్షా రివ్వున పోయింది.

నేను అట్టే నిలబడిపోయాను. కారణం రిక్షా ఆగనందుకూ కాదు. అతడు గుర్తుపట్టనందుకు కాదూ. అతనిపక్కన విరగబడి పోతూ వున్న పడుచు ఎవరా అని?

మరోసారి మాకోర్టుక్కు ప్రయాణం సందర్భంలో ఆర్. టి. సి ఆఫీసుకు వెళ్ళవలసి వచ్చింది. అక్కడ కలిసాడు.

'అదేమిటోయ్. రావడం మానేసావ్' అడిగాను.

కొంచెం సిగ్గుగా నవ్వేడు.

భుజంతట్టి, 'మీ అన్నయ్య దగ్గర్నుంచి వుత్తరాలు వస్తున్నాయా? నాకు రాయటం మానేసాడులే' అడిగాను.

'ఆఁ' అన్నాడు

తర్వాత హోటలులో కాఫీ తాగి బయటపడ్డ తర్వాత అడిగాను నవ్వుతూ— 'నీ పెళ్ళెప్పుడోయ్'

సూర్యనారాయణ మొహం కాస్త ఎర్రబడ్డది. అంతలోకే కాస్త తీవ్రంగా 'నేనా పెళ్ళి చేసుకోదలచలేదు' అన్నాడు.

'ఆఁ' అనుకున్నా. మొదట్నుంచీ నాతో మాట్లాడ్డానికి అతడు అన్‌కంఫర్టబల్‌గా ఫీలవుతూనేవున్నాడు. దీనికిదా కారణం. అంతలోకీ ఆనాటి రిక్షాసంగతి జ్ఞాపకం వచ్చింది

'అవునోయ్. ఇక్కడ అమ్మాయిల్తో రిక్షాల్లో తిరుగుతూంటే ఇక పెళ్ళెందుకు' జగన్నాథం దగ్గర నాకున్న చనువు పురస్కరించుకొని అనేసా.

సూర్యనారాయణలో ఏదో పెద్ద రియాక్షన్ వస్తుందనుకున్నా కాని తేలిగ్గా నవ్వేసాడు

'ఆ అమ్మాయి ఇక్కడ గర్ల్సుస్కూల్లో టీచరు. చురుకుదనం గడుసుతనం వున్నాయి నాకు నచ్చింది. త్వరలోనే పెళ్ళిచేసుకోబోతున్నాం. రెండువారాలు దాటేం తర్వాత ఏదో ముహూర్తం వుందట.'

చాలావరకు వచ్చిందే అనుకున్నా.

'నీ సంగతే ఆలోచించావు. మీ అన్నయ్య సంగతి ఏం కావాలి? అక్కడ అంతా మాట్లాడి సిద్ధంచేశాడుగదా ఇప్పుడు నీవు దాటేయడం బాగుందా? ఇలా అనుకుంటే మొదటే మీ అన్నయ్యతో చెప్పేయవలసింది ... అయినా ఇక్కడ కొచ్చిం తర్వాతే ఇది తీర్మానించుకున్నావనుకుంటా' కొంచెం గట్టిగా మందలించే సరికి సూర్యనారాయణ బాధపడ్డాడు.

'మీకు తెలీదు అన్నయ్య సంగతి, నాతో ఏమాత్రం సంప్రదించకుండానే ఏర్పాట్లన్నీ చేసి చివరకి మాటవరస కన్నట్టుగ చెప్పాడు. నేనా పిల్లను చూడనేలేదు. వదినే చెప్పింది ఆ పిల్లకు మూర్ఛరోగం వుందని'

ఇక నేను మాట్లాడలేకపోయాను. అంతవరకూ ఏడేళ్ళుగా నేనెరిగిన జగన్నాథానికి, ఈ జగన్నాథానికి ఎంతో తేడా మనసులో మెదిలింది. అతడిగురించి వున్న అభిప్రాయం దెబ్బతింది. కేవలం ఓ స్వంతింటి వాడవాలన్న దురాశే అతన్ని పెడదారి పట్టించుంటుందని సరిపెట్టుకున్నా. ఆ టీచరు ఎవరో సూర్యనారాయణకి ధైర్యం చెప్పొచ్చు అతడు చేసినపనీ బాగానే వుందనిపించింది. కానీ ఎంతసేపటికీ జగన్నాథం దుర్మార్గుడుగా అని అనిపించలా.

పై కారణంవల్ల నయితేనేమి, మా స్నేహబాంధవ్యంవల్ల నయితేనేమి జగన్నాథానికి నేను వుత్తరం రాయక తప్పలేదు. స్నేహితుడిగా అది నా విధి అనిపించింది, కానీ ఫలితాన్ని వూహించలేకపోయాను. సరిగ్గా అదే సమయానికి నాకు టూర్ ప్రోగ్రామ్ పడింది. నెలరోజులు గడిచిపోయాయి.

జగన్నాథం దగ్గర్నుంచి వుత్తరం వచ్చింది.

"...నిజంగా నీవు చేసిన మేలు ఎన్నటికీ మరువలేను. వాడు అనవసరంగా ఏదో గొడవ చేసేడేగాని నా మాట కాదనలేదు. దంపతులిద్దరూ వియ్యాలవారింటే వున్నారు. ఇది నా ధ్యేయానికి విజయసూచకం..."

జగన్నాథానికి తిరిగి నేనేం జవాబు వ్రాయలేదు. ఏదో స్వంత గొడవలతోనే సరిపోయింది. ముఖాముఖిని మాట్లాడదామనుకున్నా. కానీ వీలుపడలేదు.

ఇంతలోకే మా తాలుకు బ్రాంచి ఆఫీసు మరో రాష్ట్రంలో తెరచారు. హిందీ పరీక్ష ప్యాసయినవాళ్ళు, అనుభవం వున్నవాళ్ళ ప్రమోషన్‌మీద అక్కడికి రెండు సంవత్సరాలు వేసారు. నాకు వెళ్ళక తప్పలేదు. నాకూ, జగన్నాథానికి ఒకటి రెండు వుత్తరాలే నడిచాయి. తర్వాత ఆగిపోయాయి.

(తరువాయి 27 వ పేజీ)

## ★ తొలగిన మబ్బులు ★

(25 వ పేజి తరువాయి)

'ఊహు. నీకేమైనా కావాలేమోఅని. ఈ నెల మా ఇంటికేమీ పంపలేదు. జీతాలు రాగానే నీపేరు మనియార్డరు చేయమంటావా!'

'సావిత్రికి మనియార్డరు చేసేయండి నా డబ్బుమాత్రం మీదగ్గర ఉంచండి. కొందరికి సర్దాల్సిఉంది' అంది రాధ బేగ్ జిప్ లాగుతూ.

'మీయిద్దరికీ ఎంతయితే సరిపోతుంది' అన్నాడు రాధ ముఖంలోకి చూస్తూ.

రాధ చెప్పింది. మాధవ ఆ డబ్బు టేబుల్ మీద పెట్టి వెళ్ళిపోయాడు. రాధ బరువుగా శ్వాసతీయడం సావిత్రి గమనించింది. సావిత్రికి పండుగ రెండు మూడురోజు లుండనగా జీతం చేతికందింది. ఆ డబ్బుతో తన అక్కచెల్లెళ్ళకు కొత్తగాట్టలు తన చేతిమీదుగా కుట్టించి ఆనందించింది ఒక్కరోజూ గడచిన కొద్దీ సెలవులు అయిపోతున్నాయి కదా అని బాధపడింది అనుకున్నరోజు రానేవచ్చింది. రేపు పాఠశాలకి రీఓపెనింగ్ డేఅంగా ఈరోజు ఉదయమే ప్రయాణమై వచ్చింది. సక్రమంగా బస్సులు అందటంతో మధ్యాహ్నానికి ఊరు చేరుకుంది. అప్పటికింకా రాధ రానేలేదు. సుబ్బలక్ష్మి సహాయంతో ఇల్లంతా శుభ్రం చేస్తూండగా 'పెద్దమాస్టారు నిన్న పొద్దున వచ్చారమ్మా! నిన్నట్నుంచీ జ్వరం, ఇవ్వాళసలు కన్ను తెరవలేదట' అంది సుబ్బలక్ష్మి.

'అయ్యో! మరి ఆయన్ను ఎవరు చూస్తున్నారు.' అంది ఆతృతగా.

'ఆనందమ్మ పంతులమ్మగారు మందూమాకూ తెచ్చి వేస్తున్నారు, ఆళ్ళమ్మాయికి జబ్బుచేస్తే ఈయన నిద్రకాసి దగ్గరుండి ఎంతో కష్టపడ్డారమ్మా. మరి ఆరి ఋణంతీర్చుకోవద్దూ.' అంది సుబ్బలక్ష్మి.

సావిత్రికి మాధవపై ఓ సోదరుడనే భావం ఉంది. వెళ్ళిచూడాలని మనస్సులో ఉన్నా ఒంటరిగా ఎలా వెళ్ళాలా అనే బాధ పట్టుకుంది. సాయంత్రానికి రాధ వచ్చేసింది. ఆవిడ గుమ్మంలో అడుగు పెట్టగానే ముందుగా సావిత్రి చెప్పినమాట మాధవ అనారోగ్యవిషయం రాధ గాభరాపడి చేతులలో సామాను అవతలపారేసి చెప్పులయినా విడవకుండా వెనక్కితిరిగింది. సావిత్రికి తెలుసు రాధ తనకంటే ఎన్నోరెట్లు భయపడుతుందని. ఇరువురూ అతని గదికివచ్చారు. ఆనందమ్మగారు వెళ్ళిపోతూ 'ఇప్పుడేనా రావడం! ఈపూట కొంచెం కన్ను తెరిచారు' అని చెప్పి వెళ్ళిపోయింది మంచంలో ఓ వైపు తిరిగి పండుకొని ఉన్నాడు మాధవ. ఓ రెండువిముషాలు నిశ్శబ్దంగా నిలబడిన తర్వాత 'నిద్రపోతున్నారేమో' అని గొణిగింది సావిత్రి. రాధ మెల్లిగా మంచందగ్గరకు నడిచి నుదుటిపై చేయి వేసింది. మాధవ కళ్ళువిప్పి రాధను చూచాడు. ఆమె చేతిపై తనచేయినివేస్తూ.

'అలాగే ఉండనీయి రాధా! ఎంత చల్లగా ఉంది. అబ్బ!' అన్నాలు.

రాధ ముఖం గంభీరంగా మారిపోయింది. ఏమీ సమాధానం చెప్పకుండా మెల్లిగా అతనిచేతికిక్రిందనున్న తనచేతిని తీసుకుంటూ

'ఎలావచ్చిందీ జ్వరం' అంది మెల్లిగా

'రోగాలు చెప్పివస్తాయా రాధా! ఎప్పుడూ రావటం' అన్నాడు.

'ఇదే బస్‌దిగి వచ్చాను' అంది. సావిత్రికి ఏం మాట్లాడాలో ఎలాపలకరించాలో తెలీక ఇరకాటంలో పడింది. చివరకు మాధవే 'ఎలా ఉన్నారు!' అంటూ మాట్లాడించాడు. ఓ అరగంట గడిచాక ఇంటికి వచ్చేశారు రాధ ముఖంలో విషాదంమాత్రం తొలగిపోలేదు

(సశేషము)

## కొత్త యిల్లు

(10 వ పేజి తరువాయి)

ఇంటికి స్థలం చూశానని మాత్రం రాసినట్టు గుర్తు.

బెజవాడ వచ్చేసిం తర్వాత సూర్యనారాయణకూడా కనిపించలేదు. వాళ్ళవూరు వెళ్ళా. కొత్తయిల్లు కట్టాడు చాలా బాగుంది. అక్కడే సూర్యనారాయణ కలిసాడు

"మీరు తెలుసుగా మాస్టారూ. అన్నయ్య ఎంతోకాలంనుంచీ ఇల్లు కట్టించాలని తాపత్రయ పడ్డాడు కాని యిల్లు పూర్తయ్యే వరకూ ఉండలేక పోయాడు. అంతా దురదృష్టం" అంటూ కన్నీరు కార్చాడు.

కన్నీరు చిమ్ముతున్న నా కళ్ళల్లో మంచు తెరలాగా [illegible] కొత్తయిల్లు [illegible].

★


# శుభవార్త

డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. కుష్ఠు, బొల్లి, కేన్సర్, క్షయ, పిచ్చి. నపుంసకత్వము, సంతానము లేనివారు గూడ శ్రీ యోగిగారి చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయగలరు.

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈ చికిత్స వల్ల దేహములోవున్న వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును.

వివరములు కోరువారు పోస్టుఖర్చులకు ఒకరూపాయి పంపవలయును.

అడ్రసు:

## శ్రీ యోగాశ్రమము

P. O. పెదవాల్తేరు

విశాఖపట్టణము – 3.